క్లుప్తంగా

వైద్యుల ఖాళీలను భర్తీ చేయాలి



గార్ల: గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రిలో వైద్యుల ఖాళీలను భర్తీ చేయాలని కోరుతూ శుక్రవారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హైదరాబాద్‌లో వైద్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ క్రిస్టియానో జెడ్‌చోంగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అదే విధంగా మండలంలోని సత్యనారాయణపురం సబ్‌స్టేషన్ నిర్మించి ఏళ్లు గడుస్తున్నా నేటికీ ప్రారంభించలేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఉన్నారు.

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి



మహబూబాబాద్: ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 35వ వార్డులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కౌన్సిలర్ గద్దె నీరజా రవి, గుజ్జు క్రాంతి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



కొత్తగూడ: వాహనాలకు రిజిస్ట్రేషన్ లేకుండా నడిపితే సీజ్ చేస్తామని గూడూరు సీఐ బాబూరావు హెచ్చరించారు. శుక్రవారం మండలకేంద్రంలో వాహనాలు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై కుశకుమార్, తదితరులు పాల్గొన్నారు.

10జీపీఏ సాధిస్తే రూ. 5,116 బహుమతి



మరిపెడ రూరల్: పదో తరగతిలో 10/10జీపీఏ సాధించిన విద్యార్థులందరికీ రూ.5,116ల బహుమతి అందిస్తానని ఎల్లంపేట హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొండం రమేష్‌బాబు వెల్లడించారు. శుక్రవారం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు హెచ్‌ఎం భాస్కర్‌రావు అధ్యక్షతన కొండం రమేష్‌బాబు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు.

ఆదర్శంగా నిలవాలి



మహబూబాబాద్ అర్బన్: తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్ డోలి సాధన, ప్రిన్సిపాళ్లు గట్ల శ్రీపాల్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, అధ్యాపకులు ప్రసాద్, ఉప్పలయ్య, రవిశంకర్, నరేష్ పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్ తనిఖీ



దోర్నకల్: సీజనల్ వ్యాధుల వ్యాప్తిపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్‌సీడీ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. మండలంలోని ముల్కలపల్లి, వెన్నారంతోపాటు డోర్నకల్–1 సబ్‌సెంటర్లను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. మండలంలో ప్రస్తుతం డెంగీ కేసులు నమోదు కాలేదన్నారు.

కలెక్టర్‌కు వినతి

చిన్నగూడూరు: మండలంలోని తహసీల్దార్ ఆఫీస్‌ను మరోచోటకు మార్చి ఎస్సీ హాస్టల్ భవనాన్ని హాస్టల్‌కే కేటాయించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేష్ కలెక్టర్ అద్వైత్‌సింగ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

వ్యక్తిగత శుభ్రతతో వ్యాధులు దూరం

మరిపెడ రూరల్: వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గుగులోతు రవి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో జనవికాస సంస్థ ఆధ్వర్యంలో శ్రీసత్య లయన్స్ కంటి ఆస్పత్రి, చారిటబుల్ ట్రస్ట్ ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు లయన్‌రెడ్డి, బాలునాయక్, మోహన్‌నాయక్, ఆంగోతు అఖిల్, శ్రీహరిసింగ్, సరిత, లక్ష్మణ్, కార్యదర్శి సురేష్, జుజ్జూరి ఉపేంద్ర పాల్గొన్నారు.

కంతాయాపాలెంలో వైద్యశిబిరం



తొర్రూరు రూరల్: కంతాయాపాలెంలో వైద్యశిబిరం

తొర్రూరు రూరల్: మండలంలోని కంతాయాపాలెం గ్రామంలో జనవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. లక్ష్మినర్సింహా ఆస్పత్రి హనుమకొండ వారి సహకారంతో గ్రామంలోని ప్రజలకు వైద్యపరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మౌనిక మాట్లాడుతూ.. ఇలాంటి సేవ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు నిఖిత్, ఫాతిమా, సంస్థ ప్రతినిధులు సుభాష్, మోహిన్‌పాషా, కృష్ణవేణి, ప్రసన్న, శైలాజ, శోభరాణి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

నర్సింహులపేట: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, జయపురం గ్రామాల్లో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి చైతన్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశాడు. వైద్య సిబ్బంది ప్రసన్న, విజయ, సత్యనారాయణ పాల్గొన్నారు.



మరిపెడ రూరల్: ఎల్లంపేటలో..

తక్షణమే ఉపసంహరించుకోవాలి

మహబూబాబాద్: ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేస్తూ వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఆర్జా తండాలోని మూడో తరగతి వరకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి సంపూర్ణ, స్నేహబిందు డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యాలయంలో సిబ్బందికి వినితిపత్రాన్ని అందజేశారు. అంగన్‌వాడీ రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ జీఓ నంబర్ 10ప్రకారం రూ.2లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిరుపతమ్మ, స్వరూప, లలిత, సరోజ, నీలాదేవి, పద్మ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు

ఆరోగ్యశ్రీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: ఆరోగ్యశ్రీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాస్, కార్యదర్శి బి.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రాబోయే పీఆర్సీలో కనీసవేతనం రూ.35వేలతోపాటు టీఏ, డీఏ సౌకర్యం కల్పించాలన్నారు. ఆరోగ్యశ్రీలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు భూపాల్, యాదయ్య పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

గూడూరు: వసతి గృహాలలో విద్యార్థులకు వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఐసీడీఎస్, వార్డెన్‌లతో సమావేశం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి పాల్గొన్నారు.

దాడులు చేయడం సరికాదు

బయ్యారం: కలిసిమెలిసి ఉండాల్సిన గ్రామంలో వ్యక్తులపై దాడులు చేయటం సరికాదని బయ్యారం యాదవ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో చల్లా గోవర్ధన్‌పై దాడి చేసిన ఘటనపై పోలీస్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మల్లయ్య, భూషయ్య, లింగయ్య, గుట్టయ్య, శ్రీను, కేతమల్లు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలి

నెల్లికుదురు: మండలంలోని రత్తిరాంతండా శివారు కునాయికుంట తండా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. శుక్రవారం రోడ్డుపై తండావాసులతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఐటీడీఏ నిధులు రూ.80లక్షలతో ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణం కోసం 2023లో అప్పటి ప్రభుత్వం శిలాఫలకం ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పటి వరకు నిర్మాణ పనులు చేపట్టలేదన్నారు. వెంటనే పనులు చేపట్టాలని వారు కోరారు. కార్యక్రమంలో అనిల్, వీరన్న, ఈశ్య, దేవోజీ, తోర్య పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న తండావాసులు

పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక



వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు



శ్రీధర్, అధ్యక్షుడు

కురవి: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూతోనే సాధ్యమవుతుందని పీఆర్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సంఘం ఎన్నికలు నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడిగా నిమ్మ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా తూడి వెంకటేష్, అసోసియేట్ అధ్యక్షులుగా ఆకుతోట శివప్రసాద్, పి.ఉమేశ్వర్, మహిళా ఉపాధ్యక్షురాలిగా బి.లక్ష్మీదుర్గ, ఉపాధ్యక్షులుగా జి.నరసింహచారి, కె.సారంగం, మహిళా కార్యదర్శిగా ఎస్.రంగనాయకి, కార్యదర్శులుగా పి.వినేష్, బి.నరేందర్‌లను ఎన్నుకున్నారు.

కేసముద్రం: మండలంలోని కేసముద్రం విలేజీ జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం పీఆర్టీయూ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా గోపాల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా బీరం జనార్దన్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా బండారు హరికృష్ణ, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఓరుగంటి పద్మశ్రీ, కార్యదర్శులుగా కర్పూరపు సురేష్, కన్నోజు అరుణ ఎన్నికయ్యారు.

దాడులను అరికట్టడంలో విఫలం



మాట్లాడుతున్న సాదుల శ్రీనివాస్

కేసముద్రం: దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ మహాసభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్న, మార్తనేని పాపారావు, మాద శ్రీనివాస్ పాల్గొన్నారు. అదేవిధంగా దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలంటూ సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు.

బైకుపై నుంచి పడి మహిళకు గాయాలు

దంతాలపల్లి: ప్రమాదవశాత్తు బైకు పైనుంచి పడి మహిళకు గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. నెల్లికుదురు మండలం బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన బింగి మమత సొంత పనులపై దంతాలపల్లికి వెళ్లింది. తిరుగు ప్రయాణంలో అదే గ్రామానికే చెందిన ఓ వ్యక్తిని లిఫ్ట్ అడిగి బైకుపై వస్తుంది. ఈ క్రమంలో ఆమెకు మూర్ఛ రావడంతో బైకు పైనుంచి కింద పడింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం తొర్రూరులో ఓ ఆస్పత్రికి తరలించారు.

కారు పల్టీ.. నలుగురికి గాయాలు

మరిపెడ రూరల్: కారు అదుపు తప్పి కరకట్టపై నుంచి పల్టీ కొట్టిన సంఘటన మండలంలోని పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగు బ్రిడ్జి వద్ద శుక్రవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కారేపల్లికి చెందిన నలుగురు వ్యక్తులు హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి స్వగ్రామమైన కారేపల్లికి వస్తున్నారు. ఈ క్రమంలో ఆకేరు బిడ్జి కరకట్టపై అదుపు తప్పిన కారు పల్టీ కొట్టింది. ఈసంఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

డీలర్లు లైసెన్స్ కలిగి ఉండాలి



డీలర్లతో మాట్లాడుతున్న ఏడీఏ శ్రీనివాస్

మహబూబాబాద్ రూరల్/గూడూరు: ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్లు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ డివిజన్ సహాయ సంచాలకులు (ఏడీఏ) ఏ.శ్రీనివాస్ అన్నారు. మహబూబాబాద్ రైతు వేదికలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్లతో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువకు అమ్మినా, ప్రభుత్వ అనుమతి లేని వస్తువులు అమ్మినా లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు నారెడ్డి తిరుపతిరెడ్డి, అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదు

మహబూబాబాద్ రూరల్: సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట తప్పదని కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేరుస్తుందని, కరెంటు మీటర్ల మంజూరుపై ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు పింగ్రాల రాందాసు, ఆరేంద్ర వెంకటేశ్వర్లు, బానోత్ ప్రసాద్ నాయక్, మాందాటి శ్రీనివాస్, విజయలక్ష్మి, సత్య మనోరమ, సరోజ, భువనగిరి గిరిధర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంజయ్య

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసం



గూడూరు: బొద్దుగొండ రైతువేదికలో సీమంతాలు

గూడూరు: మండలంలోని బొద్దుగొండ రైతువేదికలో శుక్రవారం పోషణ మాసం పురస్కరించుకొని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ విజయలక్ష్మి, సూపర్‌వైజర్ శ్యామల, చైతన్య, భారతి పాల్గొన్నారు.

కేసముద్రం: కేసముద్రం విలేజీలోని అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణమాసం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ శిరీష సమక్షంలో సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నంబి కిశోర్, సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్ రజనీ, ఆయాలు పాల్గొన్నారు.



కేసముద్రం: పోషణమాసంలో పాల్గొన్న అంగన్‌వాడీలు

జీపీ ఎన్నికలకు మార్గం సుగమం

కురవి: మండలంలోని మొద్గులగూడెంతోపాటు, గ్రామ పరిధిలోని జుజూర్ తండా జీపీల ఎన్నికలకు మార్గం సుగమం అయినట్లు కాంగ్రెస్ నాయకులు శ్యామల శ్రీనివాస్, గడీల భిక్షపతి, కోడి రాములు, మాద మల్లయ్య, మాద శ్రీకాంత్, అడానియా సుమన్, కటారియా శ్రీనులు శుక్రవారం తెలిపారు. మొద్గులగూడెం ఉమ్మడి జీపీ నుంచి సునార్ తండా, బేగావత్ తండాలను కలుపుతూ జుజూర్ తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ప్రభుత్వం చేసింది. దీంతో సునార్ తండా, బేగావత్ తండాకు చెందిన బేగావత్ రవి, దేశ్యా, కరణ్‌సింగ్, కిషన్ అనే వ్యక్తులు జుజూర్ తండాలో కలిసేది లేదంటూ హైకోర్టులో కేసు వేశారు. ఈమేరకు కేసు విత్‌డ్రా అయినట్లుగా కోర్టు నుంచి వచ్చిన ప్రతులను కురవి ఎంపీడీఓ వీరబాబుకు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు.



ఎంపీడీఓకు ప్రతులను అందజేస్తున్న నాయకులు

అవినీతి రహిత సమాజ స్థాపనే లక్ష్యం

దోర్నకల్: అవినీతి రహిత సమాజ స్థాపనే బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా లక్ష్యమని సొసైటీ జిల్లా అధ్యక్షుడు చిలకబత్తిని మాణిక్యరాజ్ తెలిపారు. స్థానిక సుభాష్‌వీధిలో శుక్రవారం జరిగిన సొసైటీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు జరిగేలా చేయడం బుద్దిస్ట్ సొసైటీ లక్ష్యమన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యేల్, నాయకులు కిరణ్, వీరన్న, రాము, శరత్‌బాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాణిక్యరాజ్

సంక్షిప్త సమాచారం

దేశ ఔన్నత్యాన్ని కించపరుస్తున్న రాహుల్‌గాంధీ

మహబూబాబాద్ అర్బన్: రాహుల్‌గాంధీ విదేశాలకు వెళ్లిన ప్రతిసారి దేశ ఔన్నత్యాన్ని కించపరుస్తున్నాడని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాప సీతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీ, జిల్లా అధికార ప్రతినిధి ఇందుభారతి, పట్టణ ఉపాధ్యక్షుడు జెల్లీ ప్రశాంత్ పాల్గొన్నారు.

క్రీడల కోటగా తీర్చిదిద్దుతా..



మహబూబాబాద్ అర్బన్: బాల్ బ్యాడ్మింటన్‌లో మానుకోటను క్రీడల కోటగా తీర్చిదిద్దుతానని తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ జనరల్ సెక్రటరీ వెంకట రమణ అన్నారు. జిల్లా రెబల్స్ బాల్ బాడ్మింటన్ సభ్యులు మర్యాదపూర్వకంగా రాష్ట్ర నాయకులు కలిశారు. జిల్లా రెబెల్స్ బాల్ బాడ్మింటన్ క్లబ్ అధ్యక్షుడిగా అయిలి సంతోష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలి

కురవి: సీరోలు మండలం చింతపల్లి గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేయాలని కోరుతూ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జెరిపోతుల మహేష్‌గౌడ్ శుక్రవారం జిల్లా కేంద్రంలో డీపీఓ హరిప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు.

నోట్‌బుక్స్ పంపిణీ

కేసముద్రం: మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో పీడీఎస్ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో 40మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్, పెన్నులు, నోట్‌బుక్స్, స్వీట్లు శుక్రవారం పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పీడీఎస్ఎస్ అధ్యక్షుడు బనిశెట్టి వెంకటేష్ తెలిపారు.

రైతు సొసైటీ కమిటీ ఎంపిక

నెల్లికుదురు: ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రగతి రైతు సొసైటీ కమిటీని మండలంలోని గ్రామాల నుంచి ఎంపిక చేసినట్లు ప్రగతి సేవా సమితి సెక్రెటరీ జాను తెలిపారు. అధ్యక్షులుగా పెరుమాండ్ల రామతార, పద్మ, కార్యదర్శిగా చెడుపాక కవితతోపాటు సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల, గ్రామ కోఆర్డినేటర్లు వెంకన్న, మౌనిక పాల్గొన్నారు.

భూ బదలాయింపు నిలిపేయాలి

కొత్తగూడ: ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా మండలంలోని పొగుళ్లపల్లిలో 70ఎకరాల భూమిని అటవీశాఖకు బదలాయించడాన్ని నిలిపి వేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు సందీప్‌కుమార్ డిమాండ్ చేశాడు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సారయ్య, వెంకన్న, యాకబాబు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గార్ల: ఏజెన్సీ ప్రాంతాల్లోని కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను మండల కల్లుగీత కార్మికులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయనను కలిసిన వారిలో సంఘం నాయకులు తోడేటి శ్రీనుగౌడ్, మోత్కూరి సమయ్యగౌడ్, తాళ్లపల్లి కృష్ణగౌడ్, విజయ రాముడు, మండ రవిగౌడ్, కుమార్‌గౌడ్ ఉన్నారు.

సభ్యత్వ నమోదు

తొర్రూరు రూరల్: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో టీపీటీఎఫ్ ముందు వరుసలో ఉంటుందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జనార్దన్, శ్రీనివాస్, ఉపేందర్‌రెడ్డి, సంపత్, సబియభాను పాల్గొన్నారు.

యూనిఫాం అందజేత

నెల్లికుదురు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు శుక్రవారం మండల మయూరి సమైక్య కార్యాలయంలో యూనిఫాంలను పాఠశాలల హెచ్‌ఎంలకు అందించినట్లు ఏపీఎం వరదయ్య తెలిపారు.

దోమల నివారణకు చర్యలు

దంతాలపల్లి: దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీఓ వివేక్‌రామ్ అన్నారు. ఫ్రైడే డ్రై డేలో భాగంగా మండలంలో పలు గ్రామాలను పరిశీలించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఎయిడ్స్‌పై కళా ప్రదర్శన

దంతాలపల్లి: ఎయిడ్స్ అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని రమేష్ కళాబృందం సభ్యులు అన్నారు. మండల కేంద్రంలో కళాబృందం సభ్యులు శుక్రవారం ఎయిడ్స్‌పై కళా ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు.

రావిరాలలో గ్రామసభ

నెల్లికుదురు: మండలంలోని రావిరాల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసాగా మారింది. ఎంపీడీఓ బాలరాజు, తహసీల్దార్ కోడి చింతల రాజు గ్రామసభలో లబ్ధిదారుల విషయం మాట్లాడుతుంటే మహిళలు ఆందోళన చేశారు. ఇటీవలే కురిసిన భారీ వర్షాలతో వచ్చిన వరదలకు గ్రామంలో నష్టపోయిన లబ్ధిదారుల ఎంపికలో అన్యాయం జరిగింద ఆందోళన వ్యక్తం చేశారు.

వర్గీకరణకు వ్యతిరేకం

దోర్నకల్: ఎస్సీ వర్గీకరణకు మాలమహానాడు వ్యతిరేకమని మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మంగు రాజ్‌కుమార్ తెలిపాడు. దోర్నకల్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు తాము వ్యతిరేకమన్నారు. అనంతరం మాలమహానాడు మండల అధ్యక్షుడిగా ఇట్టమల్ల యశ్వంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

కురవి: సీఎంఆర్‌ఎఫ్ పథకం పేదలకు వరంగా మారిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని నల్లెల్ల గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు వేణు, సుధాకర్ పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి


గార్ల: వ్యవసాయ పంటల్లో రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తూ రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి, సేంద్రియ ఎరువులను వాడాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు సూచించారు. మండలంలోని మర్రిగూడెం గ్రామ సమీపంలో మిర్చితోటలో ఆయన క్షేత్ర ప్రదర్శన చేసి రైతులు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు.

పెండింగ్ డీఏ విడుదల చేయాలి

బయ్యారం: ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భద్రునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పలు పాఠశాలలను సంఘం నాయకులతో సందర్శించారు. కార్యక్రమంలో నాయకులు బిచ్చనాయక్, భావుసింగ్, రాందాస్, చిరంజీవి పాల్గొన్నారు.

తమ్ముడి జ్ఞాపకార్థం బస్‌షెల్టర్ నిర్మాణం

పెద్దవంగర: ఇద్దరూ అన్నదమ్ములు కలిసే ఎదిగారు. కాలం తమ్ముడిని కిడ్నీ సమస్య కబలించి అన్నకు దూరం చేసింది. తమ్ముడిపై ఉన్న ప్రేమతో ఏదైనా చేయాలని భావించి అన్న జ్ఞాపకార్థంగా అన్న బస్‌షెల్టర్ కట్టించాడు. వివరాల్లోకి వెళ్తే.. తొర్రూరు పట్టణానికి చెందిన నాళ్ల వెంకటలక్ష్మీ– కృష్ణమూర్తి దంపతులకు మాధవి, ప్రశాంత్, హరీత్ ముగ్గురు సంతానం కాగా ఇటీవల హరీత్ (40)మృతిచెందాడు. పెద్దవంగర మండలంలోని బంగారు చెలిమితండా స్టేజీవద్ద తమ్ముడి జ్ఞాపకార్థం రూ.1.20వేలతో వాసవీ క్లబ్ చొరవతో బస్‌షెల్టర్ నిర్మించారు. శుక్రవారం వాసవిక్లబ్ ఇంటర్ నేషనల్ అధ్యక్షుడు రవిచంద్రన్ ప్రారంభించారు.



బస్‌షెల్టర్ ప్రారంభిస్తున్న రవిచంద్రన్